APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 15-02-2025 | సంపుటి : 15 | సంచిక : 208 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం 2లో

# తెలంగాణ పాలిటిక్స్‌లో సంచలనం

- 2/3 మెజారిటీ షరతు పూర్తయితే న్యాయపరంగా చిక్కులు రావని?
- మరో ప్రతిపాదనతో ముందుకు రావాలని సూచన?
- ప్రత్యర్థి పార్టీ ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే కాంగ్రెస్ బహుముఖ వ్యూహం?
- ఆరుగురిని మంత్రి వర్గంలోని తీసుకునే అవకాశం?
- శాసన మండలిలోనూ బలం పెంచుకునే అవకాశం?
- మంత్రి పదవులిస్తే విలీనానికి సై!
- ఢిల్లీ స్థాయిలో సీరియస్‌గా ఇరువర్గాల సంప్రదింపులు?



**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :**
రాష్ట్రంలో మరో కీలక రాజకీయ పరిణామానికి రంగం సిద్ధమైంది. బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రతిపాదన మరో సారి తెరపైకి వచ్చింది.

**ఢిల్లీ స్థాయిలో సీరియస్‌గా ఇరు వర్గాల మధ్య సంప్రదింపులు?**

దీనిపై ఢిల్లీ స్థాయిలో సీరియస్‌గా సంప్రదింపులు జరుపుతున్నట్టు టాక్. అయితే కొన్ని ప్రతిపాదనలపై ఇరు వర్గాల మధ్య అంతర్గతంగా చర్చలు నడుస్తున్నట్టు తెలిసింది. బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు ఇప్పటికే పార్టీ మారిన వారితో కలిపి 26 మంది అవుతామని, అందుకే తమకు నాలుగు మంత్రి పదవులు ఇవ్వాలని బీఆర్ఎస్‌కు చెందిన శాసనసభ్యులు కాంగ్రెస్ అధిష్ఠానానికి షరతు విధించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే చేరిన వారిలో ఇద్దరికి, చేరబోయే వారిలో ఇద్దరికి మంత్రి పదవులు ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. దీనిపై కాంగ్రెస్ పెద్దలు పార్టీలో అంతర్గతంగా చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై ఢిల్లీ పెద్దలు రాష్ట్రానికి చెందిన కీలక నేతల అభిప్రాయాలు అడిగినట్లు తెలిసింది.

**2/3 మెజారిటీ షరతు పూర్తయితే న్యాయపరంగా చిక్కులు రావని?**

బీఆర్ఎస్‌కు చెందిన 38 మంది శాసన సభ్యుల్లో ఇప్పటికే 10 మంది అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎస్ న్యాయపరంగా పోరాడుతున్నది. సుప్రీంకోర్టులో సైతం కేసు వేసింది. వారికి నోటీసులు కూడా జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో మరో 16 మంది ఎమ్మెల్యేలు చేరితే 2/3 మెజారిటీ షరతు పూర్తయి బీఆర్ఎస్ఎల్పీ విలీనానికి మార్గం సుగమమవుతుంది. దీంతో న్యాయపరంగా ఎక్కడా చిక్కులు రావని కాంగ్రెస్ భావిస్తున్నది. అంతే కాకుండా గతంలో జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు బీఆర్ఎస్ ఆత్మస్థైర్యం దెబ్బతీయొచ్చని ఆలోచిస్తున్నది. ఇప్పటికే మండలి ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడిన గులాబీ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకు మరింత దెబ్బతింటుందని, కనీసం పోటీ ఇచ్చే స్థాయిలో కూడా వారికి అభ్యర్థులు దొరకరని భావిస్తున్నది. గ్రామ స్థాయిలో కారు పార్టీని పెకిలించ వచ్చనే అంచనాలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే మరోసారి విలీనం చర్చలు తెరపైకి వచ్చినట్లు తెలిసింది.

**మరో ప్రతిపాదనతో ముందుకు రావాలని సూచన!**

నలుగురికి మంత్రి పదవులు సాధ్యం కాదని, మరో రకమైన ప్రతిపాదనతో రావాలని విలీన వ్యవహారాన్ని డీల్ చేస్తున్న నగరానికి చెందిన ఓ మాజీ మంత్రికి ఏఐసీసీ

మిగతా 2వ పేజీలో...

# బీసీ రిజర్వేషన్ పద్మవ్యూహంలో రేవంత్?

- కామారెడ్డి ప్రకటనతో కొరివితో తల గోక్కున్నట్లు కాంగ్రెస్ పరిస్థితి?
- చట్టపరంగా రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాని పని అనితెలియదా?
- సాధ్యంకాదన్న సన్నాయి నొక్కులతో విపక్ష పార్టీలు విరుచుకు పడవా?
- పద్మవ్యూహం నుంచి బయటపడ గలిగితేనే ఎన్నికలు.



**బ్యూరో చీఫ్- నీలగిరివార్త :**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరోసారి తనంతటకు బయటకు రాలేనంత పద్మవ్యూహం ఏర్పాటు చేసుకుని అందులోఇరుక్కుపోయినసూచనలు కనిపిస్తున్నాయి. ఆ పద్మవ్యూహం పేరుతో బీసీరిజర్వేషన్లుకామారెడ్డిలో కర్ణాటకసీఎంసిద్ధరామయ్య సమక్షంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. అందులో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అక్కడ షరతులు వర్తిస్తాయని చెబితే సమస్య ఉండేది కాదు. కానీ తాము చట్టబద్ధంగా

మిగతా 2వ పేజీలో...

# కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

- ఫిబ్రవరి 19 వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపిన కేటీఆర్



**బ్యూరో చీఫ్ నీలగిరివార్త :**
పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ. ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా పరిషత్ చైర్మన్లు,డిసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు,పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలతో కూడిన విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం తదితర నిర్మాణాత్మక అంశాలపై విస్తృతస్థాయిలో చర్చించనున్నామని

మిగతా 2వ పేజీలో...

# బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే



- చంద్రబాబు, కెసిఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే
- తెలంగాణలో అధికారంలోకి రావడంలో యూత్ కృషి
- కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి
- యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యత స్వీకరణలో సిఎం రేవంత్

2లో

## ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

సిఎం రేవంత్ వ్యాఖ్యలు



# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

- డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి
- గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం

2లో

గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు.

# స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

- పని ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి
- స్వచ్ఛాంధ్ర అనేది మనందరి కార్యక్రమం
- పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి...
- నెట్ జీరో కార్యక్రమాలు అమలు చేయాలి
- 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు
- మొదటి స్థానంలో ఎన్టీఆర్, చివరి స్థానంలో అల్లూరి జిల్లా
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి- నీలగిరివార్త :**
స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యాచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం,

మిగతా 2వ పేజీలో...

# భారత్‌కు అత్యాధునిక యుద్ధ విమానాలు

- ఎఫ్ 35 లైటెనింగ్ యుద్ధ విమానాల విక్రయం
- మోడీ సమక్షంలో ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్

2లో



# వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

- రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెల్తారా
- నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు

మిగతా 2వ పేజీలో...

# ప్రకాశం జిల్లా వ్యాప్తంగా బంగారు బాల్యం ప్రాజెక్టు అభాసుపాలు..?

- క్రమంగా నిరాదరణకు గురౌతున్న "బంగారు బాల్యం"
- బాలల బంగారు భవిష్యత్తుకు తూతూమంత్రంగా సమీక్ష సమావేశాలు..?
- బాలల హక్కుల పరిరక్షణ కాగితాలకే పరిమితం..?
- గ్రామ,మండల,డివిజన్ స్థాయిలో ఆచరణలో శూన్యం..?
- ప్రతినెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి కమిటీ ఫలితం విఫలం..?
- రెండో శుక్రవారం మండల స్థాయిలో సమావేశాలకు హాజరుకాని అధికారులు చర్యలు శూన్యం..?
- డివిజన్,జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటులో లోపించిన చిత్తశుద్ధి..?
- జిల్లావ్యాప్తంగా డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది..?
- బాలకార్మిక వ్యవస్థ బలంగా పునాదులు పోసుకుంది..!
- అనారోగ్య బాలలను గుర్తింపు సరే.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందరి వైద్యం..?
- చైల్డ్ ఫ్రెండ్లీగా మార్చిన గ్రామాల పేర్లను ప్రెస్ మీట్ లో ప్రకటించండి..?
- సమీక్ష సమావేశాలకు కనిపించని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం..?
- బంగారు బాల్యం ప్రాజెక్టుకు దేశంలో గుర్తింపు ఉన్న స్కోచ్ అవార్డు ఎలా..?

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**
సామాజిక మాధ్యమాల్లో వచ్చే సంఘటనలు, బాల్యం,బాలల హక్కులు,బాల్యం విలువను తెలియజేస్తూ చైతన్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను సమ్మిళితం చేసి ఆ ఫలాలు నిరాదరణకు గురైన బాల బాలికలకు అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.

**పెళ్లి ఆప్షన్ కాకుండా విద్య ఆప్షన్‌కు చర్యలు**

నేడు బాలికల పై అత్యాచారాలు,సమాజంలో ఆర్థిక పరిస్థితులు,తల్లిదండ్రుల పేదరికం,విద్య లేకపోవడం,పిల్లల పై నిరాదరణ,బాల్య వివాహాలు వంటి పరిస్థితుల్లో బాలికలను విద్యావంతులను చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలలు నడుపుతున్నట్లుగా ప్రభుత్వ గణంకాలు కేవలం కాగితాలకే పరిమితమై..ఆచరణలో జిల్లావ్యాప్తంగా బంగారు బాల్యం ప్రాజెక్టు నిర్వహణ లోపం సంపూర్ణంగా ఏర్పడిందంటూ సామాజిక మేధావులు వాపోతున్నారు. వివరాల్లోకెళ్తే జిల్లాలో బాల్య వివాహాల నిషేధం,బాలికల్లో అక్షరాస్యత పెంపు,సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంతో చేపట్టిన బంగారు బాల్యం ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డుకు ఈ ప్రాజెక్టు ఎంపికైనా విషయం ఇప్పటికే వీక్షకులకు తెలిసిన విషయం. కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక చొరవకు క్షేత్రస్థాయిలో నుండి గ్రామస్థాయి వరకు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, లక్ష్యం కూడా తెలియని అన్వేషణ,కాగితాలకు మాత్రమే పరిమితమైన ప్రభుత్వ గణాంకాలకు మాత్రమే అవార్డుల ఎంపికల ప్రదర్శనలతో " జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు నిర్వహణలో బంగారు బాల్యం ప్రాజెక్టును ప్రభుత్వ కాగితాల పై సఫలం కావడం..వాస్తవిక సమాజంలో ఆచరణలో శూన్యం కావడం సిగ్గుచేటుగా భావించాల్సిందే... ఎందుకంటే ప్రతినెల మొదటి వారంలో గ్రామస్థాయిలోను,మండల స్థాయిలో రెండవవారంలోను,మూడవ వారంలో డివిజన్ స్థాయిలోనూ,నాలుగో వారంలో జిల్లా స్థాయిలోనూ సమీక్ష సమావేశాలకు హాజరైన ప్రభుత్వ అధికారులు సాధించినటువంటి గణంకాల వివరాలకు మైకులు సైతం భయపడేలా..?సమాజం సిగ్గుపడేలా..? బంగారు బాల్యం అభాసుపాలవుతున్న వివరాలను అతి త్వరలోనే వీక్షకుల ముందుకు వాస్తవిక ఆధారాలతో నీలగిరి వార్త దినపత్రికలో ప్రతి శనివారం వస్తుంది..?



# కాంగ్రెస్ బలం..బలగం అంతా యూత్ కాంగ్రెస్సే

- చంద్రబాబు, కెసిఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే
- తెలంగాణలో అధికారంలోకి రావడంలో యూత్ కృషి
- కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి
- యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యత స్వీకరణలో సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ



చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇసామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు.. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు. కేవలం డబ్బులతోనే రాజకీయాల్లో విజయం సాధిస్తామని అనుకోవద్దు. గల్లీ నుంచి పోరాడితేనే దిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

## ప్రధాని మోడీ అసలు బిసియే కాదు

ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

# తెలంగాణ పాలిటిక్స్‌లో సంచలనం

**మొదటిపేజీ తరువాయి..**
పెద్దలు సూచించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన శాసన సభ్యుల్లో అత్యధికులు పార్టీ మారేందుకు ఆసక్తిగా ఉన్నా కులం చెడ్డా ఫలం దక్కాలి అన్న సూత్రాన్ని వినిపిస్తున్నట్లు సమాచారం. తమకు ప్రాధాన్యమైన పోస్టులు, ఆర్థిక లావాదేవీలు, బిల్లులు తదితర ఇవ్వాలని కొందరు షరతు పెట్టినట్లు చర్చ జరుగుతున్నది. పార్టీలో చేరాలనుకునే వారిలో గ్రేటర్‌లో ఒకరిద్దరు తప్ప అందరూ ఆసక్తిగానే ఉన్నట్లు తెలిసింది. గ్రేటర్ తర్వాత మెదక్ జిల్లాలోనే అత్యధిక ఎమ్మెల్యేలు గెలిచారు. అక్కడి నుంచి గెలిచిన వారిని గ్రేటర్‌కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే డీల్ చేస్తునట్లు సమాచారం. అక్కడి వారిలో ముగ్గురు మినహా మిగిలిన వారందరు ఒకే అయినట్లు తెలిసింది. హైదరాబాద్ జిల్లాలో ఒకరు మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యేందుకు ఓకే అయినట్లు చర్చజరుగుతున్నది.

**ప్రత్యర్థి పార్టీ ఆత్మ స్థైర్యం దెబ్బతీసే కాంగ్రెస్ బహుముఖ వ్యూహం?**
హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేదు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మాత్రమే రెండు స్థానాల్లో విజయం సాధించింది ఇలా ఈ రెండు ఉమ్మడి జిల్లాల నుంచి మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంది. పదవులు ఇచ్చేందుకు కూడా ఎమ్మె ల్యేలు లేకపోవడంతో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. ఇలా అన్ని రకాల లెక్కలు వేసుకున్నాకే కాంగ్రెస్ అధిష్టానం వారితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. జిల్లాలకు ప్రాతి నిధ్యం, అదే సమయంలో విలీనంద్వారా న్యాయ సమ స్యలకు చెక్ పెట్టడం, ప్రత్యర్థి పార్టీ ఆత్మ స్థైర్యం దెబ్బ తీయడం, బలహీనపర్చడం ఇలా బహుముఖ వ్యూహంతో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లుగా సమాచారం. గతం లోనే కాంగ్రెస్‌లోకి కొందరు వచ్చేందుకు సు ముఖత చూపినా పూర్తిస్థాయిలో చర్చలు, సంప్రదింపులు ముం దుకు సాగలేదని సమాచారం. ముగ్గురు, నలుగురైతే రాహుల్ గాంధీ సమక్షంలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్‌అయి ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నాక చివరి నిమి షంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నట్లుగా సమాచా రం.

**ఆరుగురిని మంత్రి వర్గంలోని తీసుకునే అవకాశం?**
రాష్ట్రంలో ప్రస్తుతం ఆరుగురిని మంత్రి వర్గంలోని తీసుకునే వెసులుబాటు ఉంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి మంత్రివర్గ విస్తరణపై చర్చ జరుగుతున్నా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ముందుకు సాగడంలేదు. జిల్లాలు, కుటుంబాలు, సామాజికవర్గాలు ఇలా అన్ని రకాల లెక్కలు కుదరక పోవడంతో వాయిదా పడుతూ వస్తుంది. ఆరు మంత్రి పదవులతో పాటు చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవులు భర్తీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఎనిమిది మందిని కేబినెట్‌స్థాయి పోస్టులతో సంతృప్తి పర్చవచ్చని లెక్కలు వేశారు. మంత్రివర్గంలో హోం శాఖ, మున్సిపల్, విద్య, ఎస్సీ, ఎస్టీ తదితర శాఖలకు మంత్రులు లేరు. వీటితో పాటు ఒక్కో మంత్రి దగ్గర మూడు, నాలుగు కీలక శాఖలు ఉన్నాయి. వీటిని కూడా కొత్త వారికి కేటాయించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ చేయాలని చాలా కాలంగా తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నా ఫలించడం లేదు. చర్చలు ముందుకు సాగడంలేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌ఎల్పీ విలీనం జరిగితే వారికి ఎక్కువ ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని సమాచారం.

**శాసన మండలిలోనూ బలం పెంచుకునేలా వ్యూహం?**
బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగానే మరికొందరు ఎమ్మెల్సీలు సైతం పార్టీ మారనున్నట్లు తెలిసింది. వచ్చే నెలలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. వీటిన్నంటినీ కైవసం చేసుకునేందుకు విలీనం ద్వారా మార్గం సుగమం అవుతుందని, దీంతో మండలిలో బీఆర్ఎస్ బలం గణనీయంగా పడిపోయి అక్కడ సైతం తక్కువ మంది సభ్యులు ఉంటే విలీనానికి సులువు అవుతుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఇలా గతంలో జరిగిన అవమానానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తున్నట్టు రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

# స్వచ్ఛాంధ్ర మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

**మొదటిపేజీ తరువాయి..**
పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశిరచే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లని అంతా గుర్తించాలని అన్నారు. ఇళ్లతోపాటు బహి రంగ ప్రదేశాలను, స్కూళ్లు , కాలేజ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నా రు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో.. ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవ ద్దని.. పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరి రక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయ కుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రెస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు.

# బీసీ రిజర్వేషన్ పద్మవ్యూహంలో రేవంత్?

**మొదటిపేజీ తరువాయి..**
రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడంతో ఇప్పుడు అది గుదిబండగా మారింది.

**చట్టపరంగా రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాని పని అనితెలియదా?**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. అంటే ఈ అంశంపై ఆయనకు క్లారిటీ ఉన్నట్లే. మరి బీసీ డిక్లరేషన్ లోఎలాపెట్టారు ? కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే రిజర్వేషన్లపై పరిమితి ఎత్తేసే రాజ్యాంగసవరణచేసి ఇచ్చేవారమని కాంగ్రెస్ చెబుతుంది. మరి అదే విషయం షరతులు వర్తిస్తాయనే కేటగిరీ కింద బీసీ డిక్లరేషన్ లో పెట్టాల్సింది. కానీ పెట్టలేదు. ఇప్పుడు రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడం సాధ్యంకాదనిసన్నాయినొక్కులతో విపక్ష పార్టీలు ఊరుకుంటాయా?

**కామారెడ్డి ప్రకటనతో కొరివితో తల గోక్కున్నట్లు కాంగ్రెస్ పరిస్థితి?**
బీసీల రిజర్వేషన్లు పెంచేందుకు కులగణన చేశారు. డెడికేటెడ్ కమీషన్ వేశారు. అయితే ఇవేమీ రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించవు. అందుకే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతాము అసెంబ్లీ లో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపుతామని అంటున్నారు. ఈ మాత్రం తీర్మానాలు కేంద్రం వద్ద గుట్టలుగా పడి ఉన్నాయి. దాదాపుగా అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంపు తీర్మానాలు కేంద్రం వద్ద ఉన్నాయి. ఏ రాష్ట్రం సంగతో ఎందుకు తెలంగాణ ప్రభుత్వ తీర్మానాలు కూడా ఉన్నాయి. వాటితో అయ్యేది, పొయ్యేది ఏదీ ఉండదు. పద్మవ్యూహం నుంచి బయటపడ గలిగితేనే ఎన్నికలు. బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా ఇస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. కానీ బీఆర్ఎస్, బీజేపీ ఊరుకునే అవకాశం లేదు. రచ్చ చేస్తాయి. ఇప్పుడు తీర్మానం చేసి కేంద్రానికి పంపించి వెంటే ఎన్నికలను పాత రిజర్వేషన్లతోనే నిర్వహిస్తే దానికి సరైన సమాధానం చెప్పుకోవడం కాంగ్రెస్ కు కష్టమవుతుంది. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి ముందుకెళ్లినా యాభై శాతం పదవులు బీసీలకే ఇచ్చినా చట్టబద్ధమైన రిజర్వేషన్ల ముందు సమానం కాదు.

## బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

**మొదటిపేజీ తరువాయి..**
కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు,వైఫల్యాల మీద ప్రధాన చర్చ జరగున్నది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పై సమగ్ర చర్చ జరుపనున్నట్లు కేటీఆర్ వివరించారు. ప్రభుత్వం ఇచ్చినహామీలను సాధించుకుంటూ, తమహక్కుల్ని తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలుశ్రేణులు అనుసరించవల్సిన వ్యూహాలు విధానాల పై ఈ విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో చర్చించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.





# భారత్‌కు అత్యాధునిక యుద్ధ విమానాలు

- ఎఫ్ 35 లైటెనింగ్ యుద్ధ విమానాల విక్రయం
- మోదీ సమక్షంలో ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్- నీలగిరివార్త :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోదీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబంధాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోదీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్ష్యం ' అని మోదీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు.



# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

- పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

**సంగారెడ్డి, నీలగిరివార్త :**
తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్లలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెల్లలోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్ల పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్ట్రంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజెల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. లగ్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓ.బ.అ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

- డంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి
- గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం

**సంగారెడ్డి- నీలగిరివార్త :**
గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జ్గ్గ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల భూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జ్గ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు. రుణమాఫీ, రైతు బంధు, మహాలక్ష్మి, ఇలా అన్నీ మోసమే అని అన్నారు. గుమ్మడిదల రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పకుండా అసెంబ్లీ వేదికగా గుమ్మడిదల ప్రజల తరపున పోరాటం చేస్తామని... ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. ఎయిర్ ఫోర్స్ వాళ్లు కూడా ఇక్కడ డంపింగ్ యార్డు ఏర్పాటు చేయొద్దని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని.. అయినా పట్టించుకోవడం లేదన్నారు. టిప్పర్లు, పోలీసులను వెనక్కి తీసుకోవాలని.. ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లు తెరవకుంటే తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. చేతిలో అధికారం ఉందని బలవంతంగా పని చేయవద్దన్నారు. రెండు సార్లు హైకోర్టు చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాల మేరకు పనులు ఆపాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్లను హెచ్చరిస్తున్నామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.



## బడ్జెట్‌పై బాబు సమీక్ష

**మొదటిపేజీ తరువాయి..**
వార్షిక బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్షించారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్టు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కార్‌కు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.

## వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా

**మొదటిపేజీ తరువాయి..**
తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు. రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండవద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత.. అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్య పరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబ డులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.



# పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా పగిడిమర్రి రఘురాములు నియామకం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన పెద్ద రామాలయం ధర్మకర్త పగిడిమర్రి రఘు రాములు ని నియామకం చేసినట్లు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ పగిడిమర్రి రఘురాములు ని కార్యదర్శి గా నియామక పత్రం అందజేసినారు. ఇట్టి కార్యక్రమం లో అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శి ఏలే యాదయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి కార్యదర్శి సిరిపోతు శ్రీరాములు దేవరకొండ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు శ్రీశైలం పద్మశాలి అన్నసత్రం కార్యదర్శి రావిరాల వీరయ్య శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ప్రధానకార్యదర్శి మస్న మణిదీప్ కోశాధికారి చేరిపల్లి యల్లయ్య జయలక్ష్మి చిలుకూరి భద్రయ్య దేవాలయం సూపర్ వైసర్ పున్న వెంకటేష్ నేత పద్మశాలి కులభాంధవులు తదితరులు పాల్గొన్నారు .

# స్కేటింగ్ యాత్రా బృందానికి స్వాగతం పలికిన సూర్యాపేట లయన్స్ క్లబ్ సభ్యులు

### కాశి నుండి కాశికి 10550 కిలోమీటర్ల ఆరోగ్య భారత్ స్కేటింగ్ యాత్ర



నీలగిరి వార్త, సూర్యాపేట:-

గిన్నిస్ బుక్ రికార్డు కోసం దేశ వ్యాప్తంగా 10550 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేయడానికి వారణాసి నుండి తమ యాత్రను ప్రారంభించి 2600 కిలో మీటర్ల దూరం ప్రయాణించి తెలంగాణ రాష్ట్రములో శుక్రవారం నాడు సూర్యాపేట కు చేరుకున్న స్కేటర్ సోను చౌరాసియా బృందానికి సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ ఆర్ సి పెండెం చంద్రశేఖర్, ఆర్ ఎస్ రాచకొండ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్కేటర్ సోను చౌరాసియా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్కేటింగ్ చేస్తూ ఆరోగ్య భారత్ సందేశాన్ని అందజేస్తూ పర్యటన చేయాలనే ఆశయంతో జనవరి 20 వ తేదిన యుపిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశిలో తమ యాత్రను ప్రారంభించామని తెలిపారు. ప్రతి రోజు 140 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేస్తూ ఉత్తర్ ప్రదేశ్, బీహార్, జార్కండ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్ ల మీదుగా 2600 కిలోమీటర్ల దూరం స్కేటింగ్ చేస్తూ శుక్రవారం నాడు సూర్యాపేట కు చేరుకున్నామని వారు అన్నారు. సూర్యాపేట లో తమకు ఘనస్వాగతం పలికిన లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. తమ యాత్రను తెలంగాణ రాష్ట్రములోని హైదరాబాదు, అదిలాబాదు మీదుగా మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా మీదుగా మే నెల 12 తేదిన కాశికి చేరుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గుండా లక్ష్మయ్య, ముద్ద సుధాకర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పర్వతం శ్రీధర్, మహేశ్వరం రవిచంద్ర, భువనగిరి సృజన్, స్కేటింగ్ యాత్రా బృందం సభ్యులు రాజేష్ డోంగ్రా గురూజి, సచిన్ రొహిల్లా మేనేజర్, సాక్షి ధాత్రి కెమెరామెన్, అమిత్ మిశ్రా సోషల్ మీడియా, కార్తిక్ చౌరాసియా తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీష కి బంజారా వేషధారణతో సన్మానం

### మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ్ భారత్ మహొత్సవ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ లో జరిగిన కార్యక్రమం లో తెలంగాణ ప్రాంతం నుండి నల్గొండ జిల్లా దేవరకొండ మండలం మర్రిచేట్టుతండా లో బంజారా మహిళలు తయారు చేసిన హ్యాండీక్రాఫ్ట్ వస్తువుల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈయొక్క స్టాల్స్ తేదీ 14-02-2025 నుండి 23-02-2025 వరకు 10 రోజుల పాటు కొనసాగుతుంది అని బంజారా హ్యాండీ క్రాఫ్ట్ ప్రొఫైరైటర్ నేనావత్ శ్రీను నాయుక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎగ్జిబిషన్లో మా బంజారా హ్యాండీక్రాఫ్స్ కి స్టాల్ పెట్టుటకు అవకాశం కల్పించిన నల్గొండ జిల్లా నాబార్డ్ డిడియం వినయ్ కుమార్ కి దేవరకొండ ఏ ఆర్ డి ఎస్ సీవో ఖాజా ఖైరత్ అలీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డి ఆర్ జి లక్ష్మీషా కి మా బంజారా సాంప్రదాయ తలపాగా, విరేనా పాటుతో సన్మానించడం జరిగింది ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నాబార్డ్ సీజీఎం ఏజీఎం ప్రితం మారుతీ అసిస్టెంట్ మేనేజర్ కాలేష్ అంరేష్ ,డిఎం రవి కుమార్, కన్సల్టెంట్ హరీష్ తదితరులు పాల్గొన్నారు..

# డిండి సాంఘిక బాలికల గురుకులంలో విద్యార్థినికి పాముకాటు

### అచ్చంపేట దవాఖానలో చికిత్స.. తప్పిన ప్రమాదం

### డిండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఘటన

### అపరిశుభ్ర పరిసరాలే కారణమని తల్లిదండ్రుల ఫైర్

డిండి దేవరకొండ నీలగిరి వార్త

అధ్వానంగా మారిన గురుకులాల్లో పిల్లల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోతున్నది. తాజాగా నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం ఓ విద్యార్థి పాముకాటుకు గురికావడం ఆందోళన కలిగించింది.. ఎప్పటిలాగే బుధవారం రాత్రి భోజనం చేసింది విద్యార్థిని.. కాసేపటికి మలవిసర్జన కోసం ఆవరణలోని బాత్‌రూమ్‌కు వెళ్తుండగా పాము కాటు వేసింది.దీంతో విద్యార్థిని కేకలు వేయడంతో సిబ్బంది వెంటనే గమనించి డిండి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్,



సిబ్బంది అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికీ 24 గంటలు పర్యవేక్షణలో ఉండాలని వైద్యులు సూచించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి దేవరకొండ ఆర్డీఓ తో కలిసి పాఠశాలకు చేరుకుని విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కళాశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటం, పక్కనే పాడుబడ్డ భావనలు ఉండటంతో పాటు చుట్టుపక్కల వ్యవసాయ పొలాలు ఉండడంతో పాములు



సంచరిస్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి నేరుగా డిండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆకస్మిక తనిఖీ చేశారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో వైదులు ఎవరు లేకపోవడంతో డ్యూటీలో వున్నా సిబ్బందిపై తీవ్ర అగ్రం వ్యక్తం చేశారు..

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా అమరవాది లక్ష్మినారాయణ కే మా మద్దతు

### సూర్యాపేట జిల్లా మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గా పోటీ చేస్తున్న అమరవాది లక్ష్మినారాయణ కు జిల్లా లోని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం నాడు సూర్యాపేట పట్టణంలోని మమత ఇన్ బాంకెట్ హాల్ నందు జరిగిన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో అమరవాది లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గా చేసిన పనులను వివరించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆస్తుల పరిరక్షణకు తన శక్తి కొలది పనిచేశానని చెప్పారు. స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారిని పలుమార్లు చెన్నై లో కలిసి తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కు రావలసిన భవనాల గురించి ఆంధ్ర నాయకులతో కలిసి చర్చించి తెలంగాణ కు 50% వాటా వచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గా తన స్వంత ఖర్చులతో పనిచేశానని ఏనాడు సంఘం నిధులు వాడుకుని పర్యటనలు చేయలేదని అన్నారు. సంఘం నిధులు 4 కోట్ల రూపాయలు బ్యాంకు లో డిపాజిట్ చేసినట్లు చెప్పారు. గతంలో బిఆర్ ఎస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తో పలుమార్లు సమావేశం జరిపి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కు ఉప్పల్ లో ఐదెకరాల స్థలం కేటాయించే విధంగా కృషి చేశానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రములో మహాసభ సభ్యత్వాలను 90 వేలకు అదనంగా 65 వేల సభ్యత్వాలు నమోదు చేసి మొత్తం 1,55,000 లకు





సభ్యత్వాలు చేరాయని ఆయన అన్నారు. హైదరాబాదు లోని ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని రిజిస్ట్రేషన్ కోసం నిధుల సేకరణ చేసినప్పటికి మన ఆర్యవైశ్యులే పలురకాలుగా ఇబ్బందులు సృష్టించారని ఆయన అన్నారు. ఉప్పల్ లో ఆర్యవైశ్య మహసభకు ఇచ్చిన స్థలం పై గత ప్రభుత్వం జివొ ఇవ్వలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జివొ ఇచ్చే విధంగా పలుమార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి మాట్లాడినట్లు చెప్పారు. ఇతర సంఘాలు, వాసవి క్లబ్ లు తమ సంఘాల పేరున కార్యాలయాల నిర్మాణం కోసం అడిగినప్పటికి కేవలం ఆర్యవైశ్య మహాసభ పేరున మాత్రమే ఎటువంటి భవనాల నిర్మాణం అయిన చేస్తామని తెలిపారు. ఉప్పల్ లో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం చేసి వాటి ద్వారా వచ్చే అద్దెలను పేద ఆర్యవైశ్యుల. సంక్షేమం కోసం వినియోగిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాతను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ కు ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో ఒక జిల్లా మినహా అన్ని జిల్లాలలో మహాసభ జిల్లా అధ్యక్షుల ఎన్నిక పూర్తయిందని చెప్పారు.

జిల్లా అధ్యక్షులు అందరూ ఏకగ్రీవంగా తాను ఎన్నికలలో పోటీ చేయాలని తీర్మానం చేశారని అన్నారు. కొందరు పోటీకి సిద్దంగా వున్నామని వాట్సప్ మెసేజ్ లు పెడుతున్నారని, వారు మహబూబ్ నగర్ జిల్లా లో సంఘానికి స్థలం, నిధులు వున్నప్పటికి భవన నిర్మాణం చేయలేదని అన్నారు. సత్రాల నిర్మాణం పేరుతో డబ్బులు వసూలు చేసి కౌన్సిల్ సభ్యులతో దుబాయ్ టూర్ లకు వెళ్లారని, తాను ఏనాడు సంఘం డబ్బులు వృధా చేయలేదని అన్నారు.

జిల్లా కమిటీ ల ఏర్పాటు విషయంలో రాష్ట్ర అధ్యక్షులు గా తాను జోక్యం చేసుకుని నిర్ణయం చేయలేనని ఆయన అన్నారు. జిల్లా నాయకులు కూర్చుని కమిటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో ఐకమత్యం లేకపోవడం వలన ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వ వెంపటి వెంకటేశ్వర్లు, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, మాజీ కార్యదర్శి బండారు రాజా, ఆర్యవైశ్య ప్రముఖులు మీలా మహదేవ్, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్,కర్నాటి కిషన్, బొమ్మిడి లక్ష్మినారాయణ, కక్కిరేణి శ్రీనివాస్, మంచాల రంగయ్య, సింగిరికొండ రవీందర్, కక్కిరేణి చంద్రశేఖర్, బ్రహ్మాండ్లపల్లి మురళి, గోండ్రాల అశోక్, మొరిశెట్టి ఉపేందర్, మీలా వంశి, గోపారపు రాజు, ఖమ్మం, రంగారెడ్డి,మహబూబ్‌నగర్ జిల్లాల నాయకులు, సూర్యాపేట జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎవ్వరు భయాందోళన చెందకూడదు

### రిజర్వాయర్లో చనిపోయిన కోళ్లు పడేసిన వ్యక్తి అరెస్ట్

### రెండు గంటల్లో కేసును చేదించిన పోలీసులు

### నిందితుడు పడమటి తండాకు చెందిన రామావతు రాయమల్లు

### 123 23 సెక్షన్ ప్రకారం కేసు నమోదు రిమాండ్

### నీటిపారుదల శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు




నీటిని పరిశోధన చేసిన అధికారులు

### దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజలు ఎవరు భయాందోన చెందకూడదు అని దేవరకొండ ఏఎస్పి మౌనిక ప్రెస్ మెట్ లో తెలిపారు .. అక్కంపల్లి రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను పడేసిన నిందితుడిని 2గంటలలో 2రెండు టీంలుగా విడిపోయి పౌల్టీ ఫామ్ లను తిరిగి నిందితుడు పడమర తండకు చెందిన రాయమల్లుగా గుర్తించారు..నిందితుడిపై 123,223 సెక్షన్ ల ప్రకారం కేసు నమోదు చేశారు అని తెలిపారు.రిజర్వాయర్ లోని నీటిని శుద్ధిచేస్తున్నాం అని ఆమె తెలిపారు..నిందితుడిని రిమాండ్ కి తరలించాము అని తెలిపారు..

# నేడు గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

### ఆర్డిఓను ఆహ్వానించిన గిరిజన సంఘం నాయకులు

దేవరకొండ నీలగిరి వార్త

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంతులాల్ సేవలాల్ జయంతి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్‌లో జరిగే ఎటువంటి జయంతి వేడుకలకు హాజరు కావాల్సిందిగా దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డిని గిరిజన సంఘం నాయకులు శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన నియోజకవర్గమైన దేవరకొండలో అత్యధికంగా గిరిజనులు నివసిస్తున్నారని వారి సంప్రదాయాలను సంస్కృతిని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులకు శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మార్గదర్శని తెలిపారు. ఆయన ఆచరించిన సత్యం ధర్మం అహింస మార్గంలో గిరిజనులు నడుచు కోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ పంతుల నాయక్ శంకర్ నాయక్ గోపాల్ నాయక్ నాగేశ్వరరావు నాయక్, ధరమ్ సింగ్ చందర్ నాయక్ పాండు నాయక్ రమేష్ నాయక్ రమావత్ లాలు నాయక్ కొర్ర నాగ రాజు నాయక్ జయప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ వాతావరణ మార్పుల ఆరోగ్య సమస్యల నియంత్రణ కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కాలానుగుణ వాతావరణ పరిస్థితుల మార్పులకు అనుగుణంగా రానున్న వేసవి కాల పరిస్థితుల దృష్ట్యా సంభవించే ఆరోగ్య సమస్యలను నివారించడానికి తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య మరియు ఆరోగ్య శాఖ అధ్వర్యంలో జాతీయ వాతావరణ మార్పుల ఆరోగ్య సమస్యల నియంత్రణ కార్యక్రమం లో భాగముగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యలయం లో కర పత్రాలు మరియు గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేత ఆవిష్కరించ బడినవి. ఇట్టి కార్యక్రమం లో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లా లో క్షేత్ర స్థాయి లో ప్రతి మండల గ్రామ పంచాయతీ ల వారీగా తీవ్రమైన ఎండల వల్ల సంభవించే వడ దెబ్బ తదితర అత్యవసర ప్రజారోగ్య సమస్యల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి , ఇట్టి విషయంలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ తీవ్రమైన వేడి వల్ల వచ్చే వడ దెబ్బ ఇతర ఆరోగ్య సమస్యలు సంభవించినప్పుడు వెంటనే స్పందించాలని సూచించారు. ఈ రోజు ఆవిష్కరించిన గోడ ప్రతులను , కర పత్రాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. చంద్రశేఖర్ , ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా. శిరీష , వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. విద్య , అదనపు జిల్లా వైద్యాధికారి డా. ప్రభు దయా కిరణ్ , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్ , వైద్యాధికారులు పాల్గొన్నారు .

# కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం: మొగిలిపల్లి భూమేష్ గుప్తా



నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ గుప్తా ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. అధ్యక్షులుగా మొగిలిపల్లి భూమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా కూర శ్రీనివాస్ గుప్తా, కోశాధికారిగా విశ్వనాథుల రాజేందర్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గా గరిపల్లి శ్రీధర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అయిత బాలయ్య గుప్త, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా కస్తూరి నరహరి గుప్తా, అడిషనల్ ట్రెజరర్ గా యాద అంజయ్య గుప్తా, పిఆర్వో గా వలపిశెట్టి భాస్కర్ గుప్తాలను కంచర్ల బాలకిషన్ గుప్తా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కైలాసు శ్రీనివాసరావు గుప్తా, నార్ల రత్నకుమార్ గుప్తా, పాత బాలకిషన్ గుప్తా, శని శెట్టి గౌరీ శంకర్ గుప్తా, కంచర్ల లింగం గుప్తా, యాద నాగేశ్వరరావు గుప్తా, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు మొగుళ్లపల్లి ఉపేంద్ర గుప్తా వలిపిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా, దోమకొండ శ్రీనివాస్ గుప్తా పాల్గొనడం జరిగింది.

# శ్రీసంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండా వట్టిమల్ల గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు సేవాలాల్ మహారాజ్ జగదాంబ అమ్మవారికి మేరమ్మ యాడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమం లో సేవలాల్ ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లో సామాగ్రితో సహా బయటకి గెంటివేత





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
ఇంటి సామాగ్రిని ఇంటి బయట వేసి ఇంటికి తాళం చేశారని ఎస్సీ హాస్టల్లో పనిచేసి రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పలుగడ్డ కాలనీలో నివాసముంటున్న ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా పనిచేసి రిటైర్డ్ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి మీడియాతో మాట్లాడారు 2000 సంవత్సరంలో ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు వల్లకాటీ నర్సయ్య ఇంట్లో అద్దెకు ఉండడం జరిగిందని అతను బాంబేలో ఉంటాడని అప్పటినుండి ఇప్పటివరకు ప్రతినేల అద్దె కట్టడం జరిగిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం పోగుల రవి అనే వ్యక్తి ఇల్లు కొన్నానని నాఇంటి సామాగ్రిని ఇంటి బయట వేసి ఇంటికి తాళం చేశారని ఎస్సీ హాస్టల్లో పనిచేసిన ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పలుగడ్డ కాలనీలో నివాసముంటున్న ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా పనిచేసిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి మీడియాతో మాట్లాడారు. 2000 సంవత్సరంలో ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు వల్లకాటీ నర్సయ్య ఇంట్లో అద్దెకు ఉండడం జరిగిందని అతను అప్పటినుండి ఇప్పటివరకు బాంబేలోనే ఉంటున్నాడని, అప్పటినుండి ఇప్పటి వరకు ప్రతినేల అద్దె కట్టడం జరిగిందని తెలిపారు. గత ఐదు నాలుగు సంవత్సరాల క్రితం పోగుల రవి అనే వ్యక్తి ఇల్లు కొన్నానని నాఇంటి మొత్తం సామాగ్రిని గత రెండల క్రితం ఇంటి బయట పడేయడం జరిగిందని ఇట్టి విషయం పైన దోమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, బిక్కనూరు సిఐ ఇద్దరిని పిలుసుకొని మాట్లాడి ఒప్పంద పత్రం రాయించుకున్నారని , నేను ఇల్లు కొంటానని నేను ఉంటున్న ఇంటికి మరమ్మతులు చేసుకోవడం జరిగిందని, మరమ్మత్తుల ఖర్చులు రెండు లక్షల పైగా కావడం జరిగిందని, అట్టి డబ్బులు ఇస్తానని చెప్పి ఇవ్వకుండానే నా ఇంటి సామాగ్రి మొత్తాన్ని ఇంటి బయటపడేసి గత 18 రోజులు అవుతుందని నాకు చాలా బాధనిపిస్తుంది , నేను ఉంటున్న ఇల్లుకు మరమ్మత్తులు చేసిన ఖర్చు డబ్బులు రెండు లక్షల రూపాయలు ఇప్పించగలరని అధికారులను జిల్లా కలెక్టర్ ని వేడుకుంటున్నాను అన్నారు.

# విధాన సభలో ప్రశ్నించే గొంతుకలు బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- ఉద్యోగులకు లబ్ధి చేకూర్చడం కోసం బీజేపీ ప్రభుత్వం ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షలకు పెంచింది
- దేశ ప్రజలందరూ మోది, బీజేపీ ల వెంటనే ఉన్నరు
- పార్లమెంటు సభ్యులు, జాతీయ ఓబీసి అధ్యక్షుడు లక్ష్మణ్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యక్రమంలో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. కామారెడ్డి శాసన సభ్యులు కాటి పల్లి వెంకట రమణ రెడ్డి హాజరైన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ ఓబీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ హాజారయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో కామారెడ్డి ఎమ్మెల్యేగా బీజేపీ పార్టీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి గేలిచి చరిత్ర సృష్టించారన్నారు. తెలంగాణ లో ప్రజలు బీజేపీ పార్టీ వైపు ఉన్నారని, రాష్ట్ర సమగ్ర ఆభివృద్ధిని ఆలోచించి గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొని ఓటుని వేయాలన్నారు. భారతదేశం లో ఉన్న ప్రజలందరూ ప్రధానమంత్రి మోదీ వైపు ఉన్నారన్నారు. మొన్నటి కేంద్ర బడ్జెట్ సమాజ అభివృద్ధి కోసం తోడ్పటైందన్నారు. మహిళలు స్వశక్తి కావాలని, చట్టసభలో రిజర్వేషన్లను ప్రకటించడం జరిగిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకి 12 లక్షల వరకు ఆదాయ పన్నును మాఫీ చేసిన ఘనత బీజేపీకి ఉందన్నారు. విధాన సభలో ప్రశ్నించే గొంతు ఎత్తడానికి బీజేపీ అభ్యర్థులయిన అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివారెడ్డికి ప్రమాణ స్వీకారం

## చేసిన నవాబుకు మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తలారి శేఖర్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జకిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, చేవెళ్ల నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా నాయకులు. స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బడే సంజయ్ నవాబుపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్ శంకర్పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మొయినాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ నవాబుపేట్ మండల్ అధ్యక్షులు టిప్పు సుల్తాన్ యువజన నాయకులుజగదీష్ ప్రశాంత్ భుజంగం అద్నాన్ పరమేష్ వెంకటేష్ రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా జడ్జిపై చెప్పు విసరడాన్ని నిరసిస్తూ విధుల బహిష్కరణ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం..

రంగారెడ్డి జిల్లా 9వ అడిషనల్ సెషన్స్ జడ్జి హరిష పై కరణ్ సింగ్ అనే నిందితుడు చెప్పు విసరడాన్ని నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఫోక్సో కేసులో కరణ్ సింగ్ అనే నిందితుడికి జీవిత ఖైదు విధించిన జడ్జిపై చెప్పు విసరడం అత్యంత బాధాకరమని న్యాయ సూత్రాల ప్రకారం తీర్పులు చెప్పే న్యాయమూర్తులపై దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని న్యాయమూర్తులకు న్యాయవాదులుగా అండగా ఉంటామని, ఈ చర్యని నిరసిస్తూ విధులు బహిష్కరించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజినీకాంత్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల్ గౌడ్ రేగుల దేవేందర్ వేముల సుధాకర్ రెడ్డి విద్యాసాగర్ రావు పెంట రాజు గొంటి శంకర్ పిల్లి మధు కటకం జనార్ధన్ బీమా మహేష్ మాదాసు దేవయ్య తాహెర్ పాషా తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పర్శబోయిన బాల్ రాజు గారి తల్లి పర్శబోయిన గౌరవ్వ (80) అనారోగ్యంతో మరణించారు... విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం బాల్ రాజు కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.... గౌరవ్వ పార్థివదేహానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ. కుటుంబ సభ్యులకు అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. వీరితో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయక సాయిలు, సిద్ధిరములు, మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, బాల్ రాజు, బి కిషన్, చెన్నయ్య, మహేందర్, పోశెట్టి సత్యనారాయణ తదితరులున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త కృష్ణ క్లాత్ స్టోర్ (బట్టల దుకాణం) జనార్ధన్ స్వర్గస్థులు అయిన విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు జనార్ధన్ గారి కుటుంబాన్ని పరామర్శించి జనార్ధన్ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. వీరితో పాటు ఎల్లారెడ్డి మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మాసానిపల్లి మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు: అగల్ దివిటి రాజేష్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజిరెడ్డి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఎల్లారెడ్డి పట్టణం లో ప్రచారం చేస్తున్న పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్.

# బీసీ సాధికారిత సంఘం గ్రామ స్థాయి నుండి బలోపేతంకై మార్చిలో ప్రతినిధుల సభ ఏర్పాటు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



పొలాస నరేందర్ అధ్యక్షులు రాజన్న సిరిసిల్లా జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రము గల వేములవాడ లో రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల సమావేశం జరుపుటకు తగిన ఏర్పాట్లు జరుగుచుండెనని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం నేతలకు తెలిజేయు చున్నాము రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా జిల్లా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధుల సమావేశం జరుగును. ఇట్టి సమావేశమునకు రాజకీయాలకు అతీతంగా బీసీ ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరుగును
బీసీ సాధికారిత సంఘం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్ట వంతంగా పారదర్శకంగా నిర్మాణాత్మకంగా ఉండే విధంగా బీసీల ఐక్యత కొరకు బీసీల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం చర్చించి తగిన నిర్ణయాలు గైకొనుటకు గాను ఇట్టి ప్రతినిధుల సదస్సును నిర్వహించనున్నాము
కనుక బీసీ నేతలకు విగ్యాప్తిచేయునది ఏమనగా ఈ నెల ఆఖరు వరకు బీసీ సాధికారిత సంఘం పట్టణాలలోని వార్డ్ కమిటీలను గ్రామలలోని గ్రామ స్థాయి కమిటీలను మండలాల్లోని మండల స్థాయి కమిటీలను మరియు అనుబంధ సంఘాలయిన విద్యార్థి మహిళ యువత రైతు విభాగము తదితర కమిటీలను పూర్తి స్థాయిలో జిల్లా బీసీ సాధికారిత సంఘం కమిటీకి అందజేయగలరని బీసీ సాధికారిత సంఘం పట్టణ మండల జిల్లా కమిటీలను మరియు అనుబంధ సంఘాల కమిటీలను కోరుచున్నాము.

## ఏసిబి వలలో విద్యుత్ అధికారి



శేరిలింగంపల్లి (గచ్చిబౌలి) నీలగిరి వార్త

శేరిలింగంపల్లి గచ్చిబౌలి విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎసిబి దాడులు నిర్వ హించారు 75 వేల రూపాయలు వినియోగ దారుల నుండి లంచం తీసు కుంటుండగా ఏడిఈ సతీష్ కుమార్ ఎసిబి కి చిక్కారు విద్యుత్ ట్రాన్స్‌ఫర్ కోరకు 75 వేల రూపాయలు డిమాండ్ చేయగా ముందుగా 25 వేల రూపాయలు తీసుకున్నారు. శుక్రవారం నాడు వినియోగ దారుల నుండి మరో 50 వేల రూపాయలు తీసు కుంటుండగా , ఏడిఈ సతీష్ కుమార్ ను ఏసిబి అధికారులు రె'డ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## రంగారెడ్డి జిల్లా దివ్యాంగులందరికీ స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు ఇవ్వాలి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వికలాంగుల స్వయం ఉపాధి పథకంలో రంగారెడ్డి జిల్లా దివ్యాంగులందరికీ లోన్లు ఇవ్వాలని మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగుల లోన్లు 2022 - 2023 లో అప్లై చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి లోన్లు రాలేవన్నారు. 2024 -25 లో అయినా గ్రామ పట్టణ ప్రాంత వికలాంగులకు స్వయం ఉపాధి సబ్సిడీ లోన్ లలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భారతమ్మ మృతికి సంతాపం తెలియజేసిన పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి మాకం చంద్రమౌళి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన సిరందాసు భారతమ్మ గురువారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతి చెందారు అన్న విషయాన్ని తెలుసుకున్న దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి మాకం చంద్రమౌళి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ రమేష్ నాయక్, గండూరు లక్ష్మణ్, జానీ బాబా ,బిఎన్నార్ బాబా, పొట్ట మధు, తదితరులు ఉన్నారు.

## దేశ రక్షణలో పుల్వామా అమర జవాన్‌ల త్యాగం మరువలేనిది

### మునగాల జన వేదికఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ





మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 14

దేశరక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని జన వేదిక కన్వీనర్ సిహెచ్ సీతారాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం అండర్ పాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సెంటర్ వరకు మునగాల జన వేదిక ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ పతాకాన్ని చేతబట్టి కొవ్వొ త్తుల శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది, అనంతరం ఫ్లైఓవర్ బ్రిడ్జి సెంటర్ నందు నిర్వహించిన సభలో జన వేదిక కన్వీనర్ సిహెచ్ సీతారాం మాట్లాడుతూ, 2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని. ఈ ఘటనలో 40 మంది భారతజవానులు అమరులయ్యారని అన్నారు. వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని అన్నారు. వారి రక్తతర్పనాన్ని భారతజాతి ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుంటుందని, ఉగ్రవాదులకు తగిన గుణపాఠం సమాధానం చెప్పే తీరుతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు జనవేదిక సభ్యులు శర్మ, ఎల్లయ్య, సాయి, శివ,వినోద్, కిరణ్,ముస్తఫా, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి పై దాడి న్యాయ వ్యవస్థను ఆవమానించినట్టే.

**న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై దాడులు సమాజానికి చేటు.**

**న్యాయాన్ని కాపాడే న్యాయవాదులు, న్యాయమూర్తుల దాడులు జరుగుతుంటే ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్టు.**

**కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆవేదన.**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రాష్ట్రంలో, దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై, న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని, ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి కోరారు. రంగ రెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం రోజు కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని, లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్, సీనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోరాడాల్సిన పరిస్థితి రావటం పాలకులకు సిగ్గు చేటు

**యంసిపిఐ (యు) నేత తాండ్ర కుమార్ మూడొవ వర్ధంతి సభలో యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్**



శేరిలింగంపల్లి . నీలగిరి వార్త

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ చేసుకోవడానికి చేతిలో భూమి లేకుండా,నివాస స్థలాలు,ఇండ్లు లేకుండా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ లపై ఆధారపడి జీవించే విదం గా నాటి నుండి నేటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన, పాలిస్తున్న పార్టీలే కారణం అని దీనికి భిన్నంగా యంసిపిఐ (యు) జెండా చేతపట్టుకొని అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ నాయకత్వంలో రక్తం చిందించి అనేక బస్తీలు ఏ అధికారం లేకుండా సాధించి పెట్టారని వీటిని రక్షణకై ప్రజలంతా సంఘటితం అయి ప్రజా ఉద్యమాలు నిర్మాణమే ఏకైక మార్గం అని యంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ పిలుపు నిచ్చారు.
ది:14-2-2025 రోజున మియాపూర్ టేక్ నర్సింహ నగర్ లో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ 3వ వర్ధంతి సభ కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది.
మొదట మియాపూర్ చౌరస్తా లో ఉన్న కామ్రేడ్ తాండ్ర కుమార్ గారి స్థూపానికి సిపిఐ యంయల్ ( న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జేవి చలపతిరావు, సిపిఐ యంయల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రదర్శనగా సబా స్థలానికి చేరుకున్నాం. టేక్ నర్సింహ నగర్ లో నిర్మాణం అయిన అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహం ను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అశోక్ ఓంకార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కామ్రేడ్ అశోక్ ఓంకార్ గారు మాట్లాడుతూ భూమి కోసం, ఇంటి స్థలం కోసం, ఇండ్ల నిర్మాణం కోసం ప్రజా పోరాటాలకు ప్రజలు సన్నద్ధం కావాలి అన్నారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన భూమి సమస్యను పరిష్కరించడానికి బదులు పేదవారి భూములను, ఇండ్ల స్థలాలు కార్పొరేట్ సంపన్న వర్గాల కు ఫార్మా కంపెనీల పేరుతో, రింగ్ రోడ్డు నిర్మాణం పేరుతో లక్షలాది ఎకరాల భూమిని ధారాదత్తం చేస్తున్నది అని దీనికి వ్యతిరేకంగా అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ యంయల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు డి జి నరసింహా రావు, సిపిఐ యం యల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న , ఎస్ యుసిఐ (సి) పార్టీ రాష్ట్ర కార్యదర్శి సి హెచ్ మురహరి, బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్,గోనె కుమారస్వామి, వసుకుల మట్టయ్య,ఏ హంసా రెడ్డి,పెద్దార రమేష్ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, వి తుకారాం నాయక్,మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు మైదంశెట్టి రమేష్,పి భాగ్యమ్మ,ఏ పుష్ప, తాండ్ర కళావతి, మస్కుల సైదక్క, కన్నం వెంకన్న, పల్లె మురళి, పోతుగంటి కాశి,వి రాగ సుధా, కనకం సంధ్య, కర్రోల శ్రీనివాస్, ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగ చారి,మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కర్ర దానయ్య, ఈ దశరథ్ నాయక్, కమిటీ సభ్యులు బి యాదగిరి, లక్ష్మణ్,రంగస్వామి, విమల,డి లక్ష్మి, ఎన్ గణేష్, డి మధుసూదన్,మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు బి.శివాని, డి నరసింహ, బి శంకర్, ఎం సంతోష్, గూడా లావణ్య, వి అనిత, గౌసియా బేగం, సుల్తానా బేగం, లలిత అరుణ, చందర్, ఇసాక్ మరియు తాండ్ర కుమార్ విగ్ర నిర్వహణ కమిటీ అధ్యక్షులు శిలాఫలకాదాత కప్పరి రమేష్ ప్రధాన సలహాదారులు యన్ చంద్రకళ, పార్ల పోచయ్య, ప్రధాన కార్యదర్శి చిత్తారి కృష్ణ, కోశాధికారి శంకర్,సభ్యులు కే మల్లేష్, శివ రాములు, చిలకయ్య,యన్ సుభాష్, మోతే అంజయ్య, మహేందర్ మంగలి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. విగ్ర నిర్వహణ కమిటీకి ఎం సి పి ఐ యు ప్రత్యేక ధన్యవాదాలు సభలో ప్రశంసించింది.

## దేశ రక్షణలో పుల్వామా అమర జవాన్‌ల త్యాగం -వెలకట్టలేనిది

**కలకోవ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖఆధ్వర్యంలో కొవ్వొత్తులతో అమరజవాన్లకు నివాళులు**



మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: ఫిబ్రవరి 14

మునగాల: దేశరక్షణలో అమరులైన జవానుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షులు సిర్ర శ్రీను,మాదిగ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో అంబేద్కర్ అధ్యయనకేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, కలకోవ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాతకోట్ల బాలయ్య మాదిగ,ల ఆధ్వర్యంలో, జాతీయ పతాకాన్ని చేతబట్టి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు సిర్ర శ్రీను మాదిగ లు మాట్లాడుతూ, 2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని. ఈ ఘటనలో 40 మంది భారత జవానులు అమరులయ్యారని అన్నారు. వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని అన్నారు. వారి రక్తతర్పనాన్ని భారతజాతి ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుంటుందని, ఉగ్రవాదులకు తగిన గుణపాఠం సమాధానం చెప్పే తీరుతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో బిఎస్పి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి ఏసుబాబు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు పాతకోట్ల బాలయ్య మాదిగ, ఉపాధ్యక్షులు సిరా శ్రావణ్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖకార్యదర్శి మునగలేటి నాగేష్, గద్దల బజార్, రాగిశెట్టి లింగయ్య, చిర్రా గణేష్, కుదుముల గణేష్, ఇరుగు పవన్, ఉప్పరి వంశీ,పేర్ల శ్రీరామ్,మోదుగు గోపి,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని తల్లి మృతికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఎస్ సి స్నేహితులు



కూకట్ పల్లి ఫిబ్రవరి 14 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామ నివాసులైన పెరుమాండ్ల కిషోర్ తల్లి రాజ్యలక్ష్మి మృతి పట్ల సంతాపం వెలిబుచ్చుతూ 97-98 ఎస్ ఎస్ సి బ్యాచ్‌కు సంబంధించిన మిత్రులు స్నేహితుని తల్లి మరణం పట్ల తమ ఆవేదన వెల్లిబుచ్చుతూ తమ వంతు ఆర్థిక సహాయంగా ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీరుకుళ్ళ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉడుత మహేందర్ సీఐ మండల రాజు ఆర్షం మొగిలి ఆర్షం కృష్ణ చిట్టి బొమ్మల నరేష్ న్యాతని రామకృష్ణ తోటి స్నేహితులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు సహాయం చేసే చేతుల మావే



**మరోసారి నిరూపించిన మన కామారెడ్డి జిల్లా మేకానిక్స్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్‌బీ నీలగిరి వార్త

మా తోటి మెకానిక్ మాచారెడ్డి మండల నివాసి ఆషిఫ్ బాయ్ కి వెన్నుపూస సమస్యకి అపరేషన్ అయ్యి భారి ఖర్చు అయ్యింది. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ మరియు జిల్లా సంఘాలు కలిసి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మరియు జిల్లా అధ్యక్షులు పడిహర్ కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు రఫిక్ భాయ్, పట్టణ ఉపాధ్యక్షులు నర్సింలు, పట్టణ ఉపాధ్యక్షులు జాకీర్ భాయ్, పట్టణ కార్యదర్శి రాజా, గంగయ్య జిల్లా కార్యదర్శి పుట్ట చంద్రశేఖర్ , పట్టం ఉప కార్యదర్శి ధనరాజ్ పట్టణ ఉప కోశాధికారి విష్ణు మరియు మాచారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొని ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ మరియు జిల్లా అధ్యక్షులు పడిహర్ కిరణ్ మాట్లాడుతూ మా మెకానిక్ సోదరులకు అవుదలో మా సంగం హల్పింగ్ హ్యాండ్స్ ద్వారా ఆర్థిక సహాయం అందించడానికి ఎప్పుడు ముందుటామని చెప్పారు అలాగే ఆర్థిక సహాయం అందించిన మెకానిక్ సోదరులకు ధన్యవాదములు తెలిపారు. ఎప్పటికి ఇలాగే సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు.

## వేడుకకు హాజరైన చల్మెడ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట సుద్దాల గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు వంగల శ్రీనివాస్ కూతురు వివాహం జరగనుండగా శుక్రవారం పెళ్లి సంబరాలకు ముందస్తుగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కలిశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు నాయకులు గోపు పరశురాములు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీలో గెలిచిన వైశ్య ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు: కోవూరి జగన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



నిజాంబాద్ పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ నీలకంటేశ్వర ఆలయ చైర్మన్, బాపూజీ వచనాలయం డైరెక్టర్ , గత మూడు రోజుల కింద ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్లలో గెలిచిన వైశ్య ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేసిన కోవూరి జగన్ గుప్తా.

ఈ సందర్భంగా జగన్ గుప్తా మాట్లాడుతూ వైశు ్యల్లో రాజకీయ చైతన్యం ఇప్పుడిప్పుడే వస్తుంది అని. ఎవరికి ఏ సహాయం కావాలా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కోవూరు జగన్ గుప్తా తెలియజేయడం జరిగింది.

## వేములవాడ రాజన్న గుడిలో రెండవ భారీ ఫ్యాన్ ఏర్పాటు చేసిన ఈవో కె.వినోద్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పూజలు చేసిన అర్చక స్వాములు

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి సన్నిధానంలో భక్తుల సౌకర్యార్థం శుక్రవారం రాత్రి ఈవో కె.వినోద్ నాగిరెడ్డి మండపం సమీపంలో ఆలయం వెనుక భాగంలో రెండవ భారీ ఫ్యాన్ ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మొదటి ఫ్యాన్ ముందు భాగంలో భారీ ఫ్యాన్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. మహా శివరాత్రి సన్నాహక సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈవో కె.వినోద్ చెప్పారు. వారి వెంట ఈఈ రాజేష్,డిఈ మైపాల్ రెడ్డి ఏఈ రామ్ కిషన్ రావు ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళులు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో ఈరోజు అనగా ది 14 .02.2025 న.

2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళు ్తన్న వాహనాల కాన్వాయ్ మీద లేథి పురా(అవంతిపురం సమీపంలో) కారుతో ఆత్మహుతి దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సి ఆర్ పి ఎఫ్ సైనికులు మరణించిన రోజు ఈ రోజు కావున ఈరోజు ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. నాయకులు సుబ్బయ్య చౌదరి. నాళం సత్యనారాయణ. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. ఎస్ రాజబాబు. మురళీకృష్ణ. బందు నరసింహారావు. దాసు. ఐలయ్య. రాంబాబు. పంపన సత్యనారాయణ. పరిటాల సుబ్బారావు. బి రాజు. తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తిపై శిక్ష పడిన ఖైదీ చెప్పు విసిరిన విషయాన్ని ఖండిస్తూ

### భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు సమావేశం నిర్వహించారు.



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తిపై శిక్ష పడిన ఖైదీ చెప్పు విసిరిన విషయాన్ని ఖండిస్తూ ఈరోజు భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్ ప్రసంగిస్తూ గౌరవ న్యాయమూర్తిపై జరిగిన దాడి న్యాయ వ్యవస్థ పై జరిగినట్లే అని అన్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీ.శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు పల్లపు మస్తాన్ బాబు,పేరాల వెంకటేశ్వర్లు,పేరాల నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పామరాజు తిరుమలరావు, తాతా లలిత, సాధనపల్లి సతీష్,మల్లేష్,గౌతమ్,బి. శారద,సంధ్య, తరుణి, విజ్జగిరి...కొత్తపల్లి రాంబాబు, పి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ సప్లై కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మణుగూరు మున్సిపాలిటీ లో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ టి యు సి ఐ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని, వేతనాలు చెల్లించకపోవడం వలన వారికి కుటుంబ పోషణ భారమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా నిధుల కొరత వల్ల వేతనాలు చెల్లించలేకపోయామని, త్వరలోనే వారికి వేతనాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. నెలసరి వేతనం మీద ఆధారపడి పని చేస్తున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు చెల్లించకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు.



ప్రభుత్వం కూడా కార్మికుల యొక్క సమస్యను అర్థం చేసుకొని వారి యొక్క జీతభత్యాలను చెల్లించే బాధ్యత మున్సిపాలిటీల మీద వదిలివేయకుండా మున్సిపల్ వర్కర్స్ జీతాల కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి ప్రతి నెల జీతాలు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బత్తుల.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి. రాజేందర్, నాయకులు భరత్, వెంకట్ నారాయణ, రాఘవులు, పి. వెంకటేశ్వర్లు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను వేరు గా అందించడం పై అవగాహన కల్పించండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే. కంపోస్టు యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చెత్తను వేరు గా అందించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహిస్తున్న కంపోస్టు యూనిట్ ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కంపోస్టు కొనసాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమర్థ శానిటేషన్ నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా పలు డివిజన్ లను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగం గా తడి పొడి చెత్తను వేరు గా అందించడం పై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, తడి చెత్తను కంపోస్టు యూనిట్ లకు, పొడి చెత్తను డిఆర్సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, మోడల్ డివిజన్ల నుండి సేకరించిన తడి చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ కొనసాగుతున్నదని, ఇవి సఫలం ఐతే అన్ని డివిజన్ లలో ఇవే తరహా విధానాలు అవలంబిస్తూ



యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. అనంతరం ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిర్వహించబడుతున్న డ్రై రిసోర్స్ సెంటర్ ను సందర్శించి పొడి చెత్త సేకరణ కోసం నిర్వహిస్తున్న నమోదు రిజిస్టర్‌ను కమిషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్యామ్ రాజ్ వెంకన్న ఐ టి సి వావ్ ప్రతినిధి పవన్ ఏం ఐ ఎస్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

ఈనెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శుక్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారుల తో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆలయాల ప్రాంతం లో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు , అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్,శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ ప్రగాఢ సానుభూతి తెలిపిన ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో ఇటీవల మరణించిన లింగంపల్లి రాజయ్య గడ్డం కాశవ్వ కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వంగ ప్రవీణ్ తీగల దేవరాజం కమలాకర్ ఎల్లాల వేణు రజక సంఘం రూరల్ అధ్యక్షుడు అంజయ్య ఉపాధ్యక్షుడు నర్సయ్య వంగ అనిల్ కుంటయ్య డా మోహన్ నల్ల సంజీవ రెడ్డి విజయ్ యాదవ్ తదితరులు.

## సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా సమావేశం

### బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ - ముదిగొండ నాయబ్ తహశీల్దార్ ఉసికల ఉపేందర్



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 14 .

ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ ఉసికల ఉపేందర్ మరియు సేవాలాల్ సభ్యుల అధ్యక్షతన శనివారం నిర్వహించబోయే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నాయబ్ తహశీల్దార్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు అని అన్నారు శనివారం సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బంజారా నాయకులు,ఉద్యోగస్తులు ముదిగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, బంజారా నాయకులు లావూరి రాము,రామకోటి, బానోత్ కిషన్,రాములు నాయక్,బోడా హత్యా నాయక్, బానోత్ లాలు నాయక్, లావూరి సురేష్, గుగులోత్ దస్రా తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల కోసం మళ్లీ మళ్లీ దరఖాస్తులు అవసరం లేదు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 14.

పౌర సరఫరా శాఖ సూచనల ప్రకారం మీసేవ పోర్టల్లో కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డు సేవ కోసం దరఖాస్తు ప్రారంభించబడినట్లు అలాగే పౌర సరఫరా శాఖ సూచనల ప్రకారం, మీసేవా పోర్టల్‌లో కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డ్ సేవ కోసం దరఖాస్తు ప్రారంభించబడిందని అలాగే ప్రజాపాలన/గ్రామసభ ద్వారా ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లేదా మీసేవా పోర్టల్‌లో గతంలో దరఖాస్తులను సమర్పించిన దరఖాస్తుదారులు మళ్ళీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని శుక్రవారం ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఒక ప్రకటనలో తెలిపారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలా వద్దా అనేది వారి అభీష్టానుసారం ఉంటుందని తెలియజేసారు.

## విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -14:

సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు



చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్



తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కౌన్సిల్ సభ్యుల సమావేశం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ అనుమకొండ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సమావేశం ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న తెలంగాణ మహాసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను మీరందరూ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అదేవిధంగా రాబోవు కాలంలో ఆర్యవైశ్యుల ఐక్యతకు విద్య వైద్య సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇచ్చిన ఆస్తిలో అనేక నిర్మాణాలు చేపట్టడం వాటి నుంచి వచ్చే ఆదాయాన్ని అన్ని జిల్లాలకి సమానంగా అభివృద్ధి కోసం కృషి చేయడం ఉన్న హాస్టల్స్ హాస్పిటల్స్ మెరుగుపరిచే విధంగా అందరికీ అందే విధంగా సౌకర్యాలు మెరుగుపరుస్తామని రాబోవు కాలంలో అన్ని జిల్లాల పివిస్టిలో కార్యవర్గాన్ని సూచనల మేరకు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని వారన్నారు ఈ సందర్భంగా సమావేశ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ గారి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉండబడే అన్ని పి ఎస్ టి లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యదర్శిలు మాజీ కార్యదర్శులు అధ్యక్షులు ఏక గ్రీవంగా తీర్మానం చేసి అమరావదికి పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రేనుకుంట్ల గణేష్ గుప్తా రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ఉపాధ్యక్షుడు ఆగిరి వెంకటేష్ రాష్ట్ర నాయకులు గార్లపాటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు తోట సురేష్ తల్లాడ వెంకటరామయ్య రమేష్ పవిత్ర శ్రీనివాస్ హనుమకొండ కార్యదర్శి దొడ్డమోహన్రావు వరంగల్ జిల్లా కోశాధికారి గంద శ్రీనివాస్ గుప్తా శ్రీ రామ్ రవీందర్ కిషోర్ దాచేపల్లి సీతారాం పోలం సదాశివుడు బూర సత్యనారాయణ రమేష్ దుబ్బ నారాయణ రాజ్ కుమార్ శ్రీనివాస్ పాల మురళి ఇరుకుల రమేష్ రఘు వెలిశాల ఆనంద్ పొట్టి శ్రీనివాస్ గార్లపాటి శ్రీలత తోపాటు కొంతమంది కౌన్సిల్ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గంజాయితో పోలీసులకు పట్టుబడిన ఒడిషా దంపతులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చూడటానికి వారు ఉన్నత కుటుంబాలకు చెందిన దంపతులుగా కనిపిస్తూ గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఒడిషా రాష్ట్రానికి చెందిన కిలాడీ దంపతులను మీల్స్‌కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు మరియు రైల్వే ప్రోటేక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. ఈ ఘరానా దంపతుల నుండి సుమారు 6లక్షల రూపాయల విలువ గల 24కిలోల గంజాయి ప్యాకేట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టుకు సంబంధించి మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం వివరాలను వెల్లడిస్తూ ఒడిషా రాష్ట్రానికి చెందిన గౌగి శంకర్ దాస్ (39), పూర్ణిమ గౌగిదాస్ (30) వీరూ ఇరువురు భార్యభర్తలు ప్రస్తుతం ఈ దంపతులు గుజరాత్ రాష్ట్రం సూరత్‌లో నివాసం వుంటున్నారు. కిలాడీ దంపతలు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ దంపతలు గంజాయిని ఒడిషా నుండి తీసుకవచ్చి సూరత్‌లో విక్రయించడం ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనుకున్నారు. దీనితో నిందితులు గతంలో ఒడిషాలో పరిచయం వున్న ప్రదీప్ అనే గంజాయి స్మగ్లర్ల వద్ద ఈ దంపతులు గంజాయిని కోనుగోలు చేసి రహస్యంగా బ్యాగుల్లో భద్రపర్చి రైలు ద్వారా ముంబాయి మీదుగా సూరత్‌కు తరలించేవారు. ఇదే తరహాలో కిలాడీ దంపతులు పలుమార్లు గంజాయిని సూరత్‌కు తరలించారు. ఇదే తరహాలో నిందితులు ఈరోజు మధాహ్నం కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగి మరోమార్గంలో ముంబాయి వెళ్ళేందుకు మూడువ ప్లాట్‌ఫారం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కల్సి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మీల్స్‌కాలనీ ఎస్.ఐ సురేష్ నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకోని తనీఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని గుర్తించిన పోలీసులు దంపతులను అరెస్టు చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారని మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ తెలియజేసారు.

## ఎంపీ వద్దిరాజు పిలుపు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 14

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17వతేదీ పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాల్సిందిగా పార్టీ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్,హరితసేన,ఇగ్నిటింగ్ మైండ్స్ ప్రచురించిన, చేపట్టిన వృక్షార్చన పోస్టర్లను ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు.హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రవిచంద్రతో బీఆర్ఎస్వీ నాయకులు ఏన్.ఏన్.రాజు ప్రజాపతి,బొలిశెట్టి నితిన్, ప్రవీణ్ చారి,నాగరాజులు వృక్షార్చన పోస్టర్లను ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,మన భావితరాల వారికి స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించేందుకు, వాతావరణ సమతుల్యాన్ని కాపాడడానికి పెద్ద ఎత్తున మొక్కల్ని నాటాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి,అన్ని విధాలా అభివృద్ధి చేసిన మహనీయులు కేసీఆర్ పుట్టినరోజు మనమందరం కూడా మూడు, అంతకుమించి మొక్కలు నాటుదామన్నారు.ఈ బృహత్తరమైన కార్యంలో భాగస్వాములై దిగ్విజయం చేయాల్సిందిగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,జనార్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ప్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి -14:

ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజక వర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ప్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామ దాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు.

వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కస్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణ సర్వేలో మున్నూరు కాపు జనాభా తప్పుడు లెక్క

### ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలి.
### హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలి.




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 14

ఈనెల 17న కలెక్టరేట్ ప్రజావాణి లో వినతులు అందజేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు తప్పుబట్టారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈసందర్భంగా వారు మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల పైచిలుగా ఉన్న తమను సర్వేలో 14 లక్షలని తక్కువగా చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 28 లక్షలని,ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలని చూపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సర్వేను వ్యతిరేకిస్తూ త్వరలో హైద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల జనాభతో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే బహిరంగ సభను మున్నూరుకాపు లు విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని ఈనెల 17న ఆయా జిల్లా కలెక్టరేట్ లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. జనాభా లెక్కల్లో తక్కువచేసి తమను చూపంచడం వల్ల రిజర్వేషన్ ప్రతీపాదికన అందించే సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు,రాజకీయ పార్టీల సీట్ల కేటాయింపులో తమకు తీవ్ర అన్యాయం జరుగనుందని ఆవేదన వ్యక్తంచేశారు.

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లైన ఇప్పటికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రాతిపదిక నేటికి ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ ఆర్థికంగా వెనుకబడినటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి సంక్షేమ ఫలాలు దూరమవ్వడం బాధాకరం అన్నారు.రిజర్వేషన్ లో మాసంఖ్యను తగ్గించి, మా మాత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన ప్రభుత్వానికి భవిష్యత్‌లో తగిన గుణపాతం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మానుకోట సత్యనారాయణ (మాధురి మధు) తదితరులు పాల్గొన్నారు.

## యువత లక్ష్యాన్ని ప్రేమించి ఉన్నత శిఖరాలను అందుకోవాలి'

### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రేమికుల రోజు అని చెప్పే నేడు యువతకు ప్రేమ వర్సెస్ లక్ష్యం పై చర్చ గోష్టి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సీనియర్ అధ్యాపకురాలు సైకాలజిస్ట్ డాక్టర్ ఎస్ అనిత చర్చను ప్రారంభిస్తూ యువత లక్ష్యం వైపా ప్రేమవైపా అనే దానిపై విస్తృతమైన చర్చ జరిగి చివరకు యువత లక్ష్యం వైపే మొగ్గు చూపారు, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ యువత ఇప్పుడున్న పరిస్థితులలో ప్రేమ కన్నా లక్ష్యం ఎంతో ముఖ్యమని జీవితంలో స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని మీకు నచ్చిన లక్ష్యాన్ని ఎంచుకొని ప్రేమించాలని ద్వారా లక్ష్యంపై ఇష్టంతో కొంత త్యాగము, ఓర్పు, కష్టాన్ని తట్టుకునే శక్తి లభిస్తుందని తద్వారా మీ లక్ష్యం చేరుకోవడం చాలా సులువుతుందని, ఒకసారి ఉన్నత స్థితికి/ స్థానాలకు చేరుకున్నాక మీరు అనుకున్నట్టు ఎలాంటి నిర్ణయం తీసుకున్న దాదాపు అది మీకు సత్ఫలితాన్ని ఇస్తుందని కావున ముందు లక్ష్యాన్ని ప్రేమించి సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని కోడిమాల శ్రీనివాసరావు మరియు డాక్టర్ అనిత వాలంటీర్లను కోరారు . అనంతరం పుల్వామాలో జరిగిన టెర్రరిస్ట్ దాడిలో మరణించిన భారత వీర జవానులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు రమ్య సీనియర్ వాలంటీర్ దేవి శ్రీ ప్రసాద్ ,దస్తగిరి ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులను వినియోగించాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.

హనుమకొండ నీలగిరి వార్త.

శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఏ ఈ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఎంపీడీవోలు, ఎంఈఓ, ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ఒక గంటపాటు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అల్పాహారాన్ని ( స్నాక్స్ ) అందించాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల కూడా వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల జిపిఏ పెరుగుదలకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 19 ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ )పాఠశాలల్లో వాటికి కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడోత్సవం, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు దర్శించేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్, తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బ్యాడ్జులను అందించాలన్నారు. జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులను తెలంగాణ దర్శిని లో భాగంగా చారిత్రక ప్రదేశాలను దర్శించేలా చేయాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సమగ్ర శిక్ష గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిసిడిఓ సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేష్, సహాయ గణాంక సమన్వయకులు రఘు చందర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బివిపి ఆధ్వర్యంలో అనీ మియా ముక్త్ భరత్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భరత్ వికాస్ పరిషత్ ( బివిపి ) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వరంగల్ దేశాయిపేట లోని నాగార్జున ప్రైమ్ హై స్కూల్ లో "అనీమియా ముక్త్ భారత్" కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బివిపి కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ నిర్వహించే కార్యక్రమల్లో అనీమియా కార్యక్రమం ముఖ్యమైనది అని తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి నీ పెపొందించడం, వారిలో సంస్కారం నేర్పించడానికి జాతీయ బృంద గీతాల పోటీలతోపాటు, వ్యాసరచన, పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రమాదశావత్తు అంగ వికలాంగులైన వారికి తమ సంస్థ నుండి కృత్రిమ అవయవాలను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీవీపీ అధ్యక్షుడు డాక్టర్ డి.సుధీర్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అనంతరం 8,9,10 తరగతులకు చెందిన 120 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి,వారిలో హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న విద్యార్థులకు ఐరన్ విత్ పోరిక్ ఆసిడ్, కాల్షియం, విటమిన్ %ಣ%3 మందులను వారికి పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ఫార్మసీ విద్యార్థులు సి. సోనాలిక, ఆసిఫా, గీత, అఖిల పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి 14

రాజ్యసభ స భ్యులు వద్దిరాజు రవి చంద్రను విశ్వశాంతి దీక్షాపరులు పూజ్య గురూజీ బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి కలిసి మహాశివరాత్రి దివ్య మహోత్స వానికి విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఆహ్వానిం చారు.మహాశివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి కైత్లాపూర్ మైదానంలో సాయంత్రం జరిగే మహోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.ఈ మేరకు మహర్షి తన శిష్యుడు పవన్ శర్మతో పాటు శుక్రవారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులకు ఆహ్వానపత్రికను అందజేశారు. గంగాజలంతో పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మీలకు ఆశీర్వచనాలు పలికారు.

# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**స్టేడియం మరమ్మత్తులు, అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు**

**సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -14:

క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కులగణన శాస్త్రీయంగా నిర్వహించాలి

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ ని అమలు చేయాలి.**

**ఎంపీ రవిచంద్ర డిమాండ్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తప్పులతడక సర్వేను బుట్టదాఖలు చేసి కులగణనలో ప్రజలందరిని భాగస్వాములను చేసి తాజాగా, శాస్త్రీయంగా రీసర్వే చేపట్టాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వే,నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు.హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం మధ్యాహ్నం ఎంపీ రవిచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వం ఆషామాషీగా, తూతూమంత్రంగా సర్వే జరిపించిందని, చిత్తశుద్ధి లోపించిందన్న నిర్ణయానికి వచ్చిన బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు దానిని పూర్తిగా తిరస్కరించారన్నారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే (2014 ఆగస్ట్ 17వతేదీన) మహానేత కేసీఆర్ గారు ఒక రోజులో జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే (%ాఖూ%)లో దేశవిదేశాల నుంచి వచ్చిన తెలంగాణ వాళ్లంతా పాల్గొన్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు.

%ాఖూ% ప్రకారం బీసీల జనసంఖ్య కోటి 85లక్షల 61వేల 856 (1,85,61,856) కాగా (51%),10ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే కోటి 64లక్షల 9వేల 179 (1,64,09,179)(46.25%)అని పేర్కొనడం విడ్డూరంగా, బీసీ జనాభా 21లక్షల 52వేల 677 తగ్గినట్లు చూపడం అసంబద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ప్రతి పదేళ్లకొకసారి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించే లెక్కల ప్రకారం జనాభా 13.5 శాతం పెరుగుతుందన్నారు ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్లు 3 కోట్ల 35లక్షలు కాగా,18ఏళ్ల లోపు వాళ్లు 25% ఉంటారనే,3 కోట్ల 90 లక్షల మందికి పైగా ఉన్న ఆధార్ కార్డుల ప్రకారం జనాభా 4 కోట్ల 30 లక్షలకు మించుతుందన్నారు ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సర్వేలో మొత్తం జనాభానే 3 కోట్ల 54 లక్షల 77 వేల 554 (3,54,77,554)అని పేర్కొందని,ఇది %ాఖూ% నివేదిక కంటే కూడా 9 లక్షల 18 వేల 242 (9,18,242) తక్కువ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసే, అన్యాయం చేయాలనే దురుద్దేశంతోనే సర్వే అశాస్త్రీయంగా జరిపించిందని ఆయన మండిపడ్డారు.సర్వేపై పాలకులు వితండవాదంతో కుల సంఘాలపై ఎదురుదాడికి దిగారని.. బీఆర్ఎస్,కుల సంఘాలు లెక్కలతో సహా అది బోగస్ అని నిరూపించడంతో,ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వంది గొచ్చిందన్నారు తిరిగి జరుపనున్న కులగణనను అందులో పాల్గొనని 3.1% మందికే పరిమితం చేయకుండా, ఎన్యూమరేటర్స్ ప్రతి ఇంటికి విధిగా వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో మొత్తానికి మొత్తం చేపట్టాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.అర్థంపర్థం లేని కాలమ్స్,57 ప్రశ్నలతో ప్రజలను అయోమయానికి గురి చేయకుండా, సామాజిక వర్గం (కులం) తెలుసుకునేందుకు రెండు మూడు కాలమ్స్ తో

సర్వేను సమగ్రంగా జరిపించాలని, వివరాలను చిత్తశుద్ధితో వెల్లడించాలని ఆయన కోరారు.అలాగే, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 %, తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానాన్ని అనుసరించి చట్టసభల్లో 33% రిజర్వేషన్స్ అమలునకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఇందుకోసం అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లాలని, ఓబీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ ప్రధానిపై మరింత వత్తిడి పెంచుదామన్నారు.జనాభా దామాషా ప్రకారం చూస్తే మంత్రిమండలిలో 9మంది బీసీలకు గాను కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారని, ఖాళీగా 6 స్థానాలను బీసీలకే కేటాయించాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కోతి కిశోర్,వివేక్ రాజు,కొండపల్లి శ్రీనివాస్ యాదవ్,గోపగాని రఘు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య వుంటే నీ శ్రేయోభిలాషులకు తెలియజేయండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విధి నిర్వహణలో గాని లేదా ఏద్కైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురౌవుతే నీ శ్రేయోభిలాషులకు లేదా నీ స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. విధినిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందితో పాటు పరిపాలన విభాగం అధికారులు సిబ్బంది పాల్గోన్న ఈ సదస్సుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను ఉద్యేశిస్తూ మాట్లాడు తూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని. కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసి ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని. కొన్ని సందర్బాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయా లతో కుటుంబ రోడ్డున పడుతుందని. ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని. ఒత్తిళ్లు అధిగమిం చేందుకుగాను రోజు కొద్ది సేవు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని, మీ భావాలను ఇతరులతో పంచుకోండి, ఆరోగ్యకరమైన అహారపు అలవాట్లు చేసుకోవడంతో పాటు, ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. అంతకుముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా.జ్యోతి, స్వప్న బెన్‌సన్‌లు మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలని పోలీస్‌సిబ్బంది, అధికారుల కు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏసిపిలు జితేందర్,మధసూధన్, నాగయ్య, అనం తయ్య, ఏఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు,ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# వేం నరేందర్ రెడ్డి పేదల కోసం నిత్యం పాటుపడుతున్నారు



**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందున డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో స్పందన మానసిక వికలాంగుల కేంద్రంలో కేకు కోసి పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకొన్నారు . గత సంవత్సర కాలము నుండి నిత్యం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వర్గీకరణ జరగడానికి ముఖ్య సలహాలు సూచనలు ఇచ్చి వర్గీకరణ రావడంలో కీలక పాత్ర పోషించినందుకు దళిత జాతి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. దళితుల అభివృద్ధి , దళిత సంక్షేమానికి నిత్యం సలహాలు సూచన లు ఇస్తున్న వేం నరేందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అన్ని వర్గాలను ఏకము చేసి అన్ని కులాలను ఏకము చేసి అందరూ ఉ ద్యోగస్తులను ఏకము చేసి అన్ని మతాలను ఏకం చేసి కొన్ని పార్టీల మద్దతు కూడగట్టడంలో కూడా కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేసిన వరంగల్ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లాల జగన్ గౌడ్ జిల్లా ఎస్సీ విభాగం నాయకులు భీమ వినయ్ నరేందర్ కిరణ్ ప్రేమ్ మేరీ సుకన్య రజిత రమేష్ మహేష్ జీవన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన బిఆర్ఎస్ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

18 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు యాసీన్ తల్లి మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి అన్ని విధాలుగా అం డగా ఉంటా అని హామీ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, 18 వ డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం వరంగల్ చౌరస్తా లోపేపర్ గోపి కూతురు నిశ్చితార్థంలో పాల్గొని నాగ బండి వెంకట రామ నరసయ్య ఉదయశ్రీ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 14

డి.వై.యఫ్.ఐ యువజనోద్యమానికి సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ధన్యవాదాలు.డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దీన్.

డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ముద్రించిన 2025 డైరీ ఆవిష్కరణ.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ ప్రముఖ వైద్యులు డా,చీకటి.భారవి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా.నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు.స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సబ్ కమిటీల పేర్లతో ముద్రించిన 2025 డైరీనీ ఆవిష్కరించడం జరిగింది.డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్ అధ్యక్షతన డైరీ ఆవిష్కరణ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ సమాజంలో బీజేపీ,మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టి పబం గడుపుతుందని,అమెరికాలో తెలుగు పౌరుల పట్ల ట్రంప్ చర్యలను మోడీ, బీజేపీ ఎందుకు ఖండించడం లేదని వారు ప్రశ్నించారు. నిత్యం యువకుల సమస్యల పరిష్కారానికై డి.వై.యఫ్.ఐ పోరాడుతూనే క్యాలెండర్, డైరీలు తీయడం అభినందనీయం అన్ని వారు అన్నారు.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ వారు పిలుపునిచ్చారు.డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దీన్ మాట్లాడుతూ డి.వై.యఫ్.ఐ యువజనోద్యమానికి సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మన ప్రియతమ నేత మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ప్రభుత్వ ఎస్సి ఎస్టి బీసీ మైనారిటీ ముఖ్య సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని అభిమానులకు,కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు తెలియజేస్తున్నాను. నేడు అనగా 15 తేదీ శనివారం ప్రియతమ నాయకులు, ప్రభుత్వ సలహాదారు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూన్నం దున, అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక సంఖ్యలో మహమ్మద్ అలీ షబ్బీర్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని రక్తదానం చేయాలని, రక్తదానం చేసిన వారికి హెల్మెట్, ధ్రువీకరణ పత్రం అందజేయ నున్నారు. హాస్పిటల్లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నందున పెద్ద ఎత్తున



తరలిరావాలని పిలుపునిస్తున్నాం.

# నేడే మెగా రక్తదాన శిబిరం..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల రోడ్డులో గల క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహమ్మద్ షబ్బీర్ అలీ తన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల కోసం 2023 నుండి రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,రక్తదానం చేసే ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను అందజేయడం జరుగుతుందని,చిన్నారుల ప్రాణాల కోసం ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.